క్లుప్తంగా

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సభ్యులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో ఈ నెల 17న ప్రారంభమయ్యే పెద్దమ్మ జాతర ఉత్సవాలకు హాజరు కావాలని నిర్వాహకులు కోరారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పుట్టి యాదగిరి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆమె నివాసంలో కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఆయనతో పట్టణశాఖ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, ఇతర నాయకులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల పరిధిలోని ఖాసింపూర్ తండాను కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. బుధవారం ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచందర్, వార్డ్ సభ్యులు లౌడ్యా సుభాష్, తండావాసులు రమేష్, దేవేందర్, విట్టల్, మహిపాల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మెట్టెలు అందజేత



పుస్తె మెట్టెలు అందజేస్తున్న దృశ్యం

నిజాంపేట(మెదక్): మండలంలోని నందగోకుల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వధువుకు కాంగ్రెస్ నేత మ్యాడమ్ బాలకృష్ణ పుస్తె మట్టెలను అందజేశారు. మంగళవారం గ్రామానికి చెందిన బోయిని పద్మ, బాల్‌రాజు కూతురు శ్రీలత వివాహానికి సాయంగా వీటిని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చెర్వీరాల ప్రవీణ్ కుమార్, గంజి కిషన్, సంతోష్ కుమార్, రామాయంపేట మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సల్మాన్, నవీన్ చౌదరి, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా



అవగాహన కల్పిస్తున్న కళాబృందం

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చిట్కుల్ గ్రామంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పించారు. కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్, మిషన్ కాకతీయ, భగీరథ, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి, పరిసరాల పరిశుభ్రత, కరోనా కట్టడి, ట్రాఫిక్ నిబంధనలు, మూఢ నమ్మకాలు తదితర అంశాలపై పాటలు, నృత్యాలతో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి తిరుపతి, కళాబృందం టీం లీడర్ ఎల్ల సిద్దులు, సభ్యులు కనకయ్య, బాబు, కృష్ణ, నర్సింలు, భార్గవి పాల్గొన్నారు.

వంటకాలను పరిచయం చేసేందుకే..



ఆహారం వడ్డిస్తున్న విద్యార్థులు

నర్సాపూర్: విద్యార్థులకు రకరకాల వంటకాలను పరిచయం చేసేందుకే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించామని గిరిదీపం పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని గిరిదీపం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మన ఆహారపు అలవాట్లు, వంటకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు వాటిని ఎలా ప్యాక్ చేయాలనే అంశాలను వివరించినట్లు తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్‌లో 150 రకాల వంటకాలు సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోసిన్, సిబ్బంది, బీఆర్‌ఎస్ నాయకులు భిక్షపతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

గజ్వేల్: ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి కవిత పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల హాస్టల్‌లో ఉండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులకు మంగళవారం విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నరాం రాములు చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్‌లను అందజేశారు. బాగా చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాములు, ఎస్సీ, బీసీ హాస్టల్ వార్డెన్లు జ్యోతి, లక్ష్మీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



రామాయంపేట: శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నేత్ర పరీక్షల అనంతరం మందులు, కంటిఅద్దాలు, అవసరం ఉన్నవారు ఆపరేషన్‌లు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఎంపీటీసీ గణేష్, మాజీ సర్పంచులు ప్రతాప్‌రెడ్డి, బాల్‌చందర్, బీజేపీ నాయకులు గోవింద్, గణేష్, మండల అధ్యక్షుడు భూపాల్, సంతోష్‌రెడ్డి, నర్సింలు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో భాగంగా కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ మాట్లాడుతూ కాలనీవాసులు శిబిరంలో నేత్ర పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా మందులు, అవసరమైన వారికి అద్దాలు అందిస్తారని, శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని రెఫర్ చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు దేమె యాదగిరి, సుందర్‌సింగ్, డాక్టర్ హరిప్రియ, నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, మల్యాల కిషన్, చింతల యాదగిరి, దేవుని రాజు హాజరయ్యారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చేర్యాల(సిద్దిపేట): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని గురిజకుంట గ్రామంలో పోలీస్ జాగృతి కళా బృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్న, ఇతరులకు అమ్ముతున్న వెంటనే 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8333998699కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పుర్మ మమతరాంరెడ్డి, కళాబృందం సభ్యులు బాల్‌నర్సు, రాజు, రవీందర్, తిరుమల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్ళకల్‌లో రేణుకా ఎల్లమ్మకు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయన అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపకులు జెగ్గ ప్రభాకర్‌గౌడ్ తదితరులు ఆయనను శాలువాతో సన్మానించారు. పురం రవి, ఎల్లేష్‌యాదవ్, సోమేశ్వర్‌గౌడ్, మంచ శ్రీరాం, సందీప్, తదితరులు ఉన్నారు.

మల్లన్నకు ఎమ్మెల్యే పూజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

నిజాంపేట(మెదక్): మండలంలోని నందగోకుల్ గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి ఆలయాన్ని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది బీజేపీ పార్టీ అని అన్నారు. మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ మేడలమ్మల కళ్యాణ మహోత్సవాన్ని యాదవులు వైభవంగా నిర్వహించారని కొనియాడారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఆంజనేయులు, యాదవ సంఘం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, ఊడెపు రాజయ్య, దేవరాజు, సురేందర్ రెడ్డి, కరుణాకర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండ

మర్కూక్(గజ్వేల్): కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మహిళా కార్యకర్త పద్మ కొన్నినెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. బీఆర్‌ఎస్ సభ్యత్వం ఉన్నందున రూ.2లక్షల బీమా పత్రాన్ని బుధవారం ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. సర్పంచ్ మంజుల, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ, మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్, ఉపసర్పంచ్ మహేశ్, శ్రీరాములు, రామరాజు, బాలస్వామి పాల్గొన్నారు.

వడ్డీ మాఫీతో మరింత ప్రోత్సాహం



వడ్డీ పత్రాలతో ఎంపీపీ, సర్పంచ్, మహిళలు



కౌడిపల్లి: వడ్డీ చెల్లింపు పత్రాలతో మహిళలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సమాఖ్య సంఘాలకు అందించిన రుణ వడ్డీతో మరింత ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఎంపీపీ వినోదరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి అన్నారు. బుధవారం చిలప్‌చెడ్‌లో 25 మహిళా గ్రూపులకు రూ.9.28లక్షల వడ్డీ పత్రాలను అందజేశారు. గౌతాపూర్ గ్రామంలో 23 మహిళా గ్రూపులకు 9.33లక్షల వడ్డీ పత్రాలను ఏపీఎం ప్రేమలత అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ హన్మంత్, సీసీ పురుషోత్తం, కార్యదర్శి దుర్గ, ఆయా గ్రూపుల మహిళలు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వం మహిళా సంఘాలకు అందించిన రుణ వడ్డీని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పూల అర్జున్ అన్నారు. బుధవారం మండలంలోని పర్కిబండ పంచాయతీ వద్ద మహిళా సమాఖ్య సభ్యులకు వడ్డీ మాఫీ రుణాల పత్రాలను అందజేశారు. 38 సంఘాలకు రూ.16.86లక్షల విలువ గల పత్రాలను అందించారు. కార్యక్రమంలో సీసీ శోభ, మహిళా సమాఖ్య సంఘం లీడర్లు జ్యోతి, జ్యోతి, తులసి, లక్ష్మీ, అశ్విని, మమత, కార్యదర్శి నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావ్‌పేటలో...

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకట్రావ్‌పేటలో బుధవారం ఐకేపీ అధికారులు ద్వారా మహిళలకు రుణాలకు సంబంధించి వడ్డీ చెల్లింపు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నజీయ ఉన్నీస, ఎంపీటీసీ సాజిద, ఉపసర్పంచ్ లక్ష్మీ, ఐకేపీ డీఎంజీ దత్తు, సీసీ నాగరాజు, వీఓ లావణ్య, పాష, సలీం, రామానుజం, కుతుబొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



మనోహరాబాద్: పత్రాలతో మహిళలు

సంక్షిప్త వార్తలు

◆ సన్మానం



రామాయంపేట(మెదక్): మండల కేంద్రంలో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బుధవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస రెడ్డి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోవర్ధన్, నాయకులు గొండస్వామి, ఆకుల శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, వినోద్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ గజ్జెల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

◆ నేడు కొల్చారం మండల సమావేశం

కొల్చారం(నర్సాపూర్): మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గణేష్ రెడ్డి తెలిపారు. సమావేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరవుతారని, మండల స్థాయి శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

◆ నకిలీ లైసెన్స్ రద్దు చేయాలి

శివ్వంపేట(నర్సాపూర్): దొంతి గ్రామంలో నకిలీ గీత కార్మికుల లైసెన్స్ రద్దు చేయాలని గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ డిమాండ్ చేశాడు. చెట్టు ఎక్కి కల్లు గీయడం రాని వారికి అబ్కారి శాఖ లైసెన్స్ జారీ చేసిందని ఆరోపించారు. తాను లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. గ్రామంలో గీత కార్మికుల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినట్లు చెప్పారు. గ్రామంలో బహిరంగా విచారణ జరిపి అనర్హుల లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

◆ నేడు మండల సర్వసభ్య సమావేశం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొంటారని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

◆ రేపు రేగోడ్ సర్వసభ్య సమావేశం

రేగోడ్(మెదక్): రేగోడ్ మండల సమావేశాన్ని శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ సరోజన అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీతారావమ్మ తెలిపారు. సమావేశానికి సంబంధిత అధికారులందరూ పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

◆ ధనలక్ష్మీ జాతర ప్రారంభం

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో కొలువైన ధనలక్ష్మీమాత జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ప్రతియేటా మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించి, పూజలు చేశారు. గురువారం ప్రత్యేక పూజలు, శుక్రవారం పోతరాజు గావు, బండ్లు, బోనాల ఊరేగింపు నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త ఇసుగారి చిన్న నర్సయ్య తెలిపారు.

◆ నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కౌడిపల్లి(నర్సాపూర్): కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ నిమిత్తం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గురువారం మండలంలో పర్యటించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11గంటలకు చెక్కులను అందజేస్తారని పేర్కొన్నారు.

◆ ధ్వజస్తంభం ఏర్పాటుకు విరాళం



శివ్వంపేట కోదండ రామాలయం

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలోని పురాతన కోదండరామస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు హైకోర్టు న్యాయవాది జిన్నారు శివకుమార్‌గౌడ్ విరాళం అందించారు. నూతన రాతి ధ్వజస్తంభం నెలకొల్పేందుకు రూ.లక్షా 20వేల విరాళం ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు

డీఎస్పీ యాదగిరిరెడ్డి



కరపత్రాలను ప్రదర్శిస్తున్న అధికారులు

తూప్రాన్: బాల్య వివాహాలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరం అని డీఎస్పీ యాదగిరిరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు అనాగరికమని, యుక్త వయసువచ్చిన తర్వాతే వివాహాలు జరిపించాలన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహల నిర్మూలన, అనాథ పిల్లల సంరక్షణకు మున్సిపల్ స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, ప్రతీ రోజు సమావేశం నిర్వహిస్తామని చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. సమావేశంలో కమిషనర్ మోహన్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ బ్రహ్మాజీ, డీసీపీఓ కరుణ శీల, సీహెచ్‌ఓ బాలనర్సయ్య, సోషల్ వర్కర్ సరిత, శంకర్ గౌడ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప, సునీతా, టీచర్లు ఇందిరా, సురేఖ, నాయకులు దుర్గా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



ఐకేపీ కార్యాలయం ఎదుట మహిళల నిరసన

శివ్వంపేట(నర్సాపూర్): చెల్లించిన రుణ వాయిదాలను దారి మళ్లించిన ఐకేపీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘల సభ్యులు ఆరోపించారు. బుధవారం ఐకేపీ కార్యాలయానికి గడియ పెట్టి ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. శ్రీనిధి పథకం కింద శివ్వంపేటకు చెందిన 18 మహిళా సంఘాల సభ్యులు 2018లో రుణాలు తీసుకున్నారు. వీరు నెలనెలా చెల్లించిన కిస్తీలకు ఐకేపీ సీఏలు జానకి, బాల్‌రాజ్‌లు రశీదులను కూడా ఇచ్చారు. రుణ బకాయిలు ఉన్నట్టు సంఘాల సభ్యులకు నోటీసులు రావడంతో విషయంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం సీఏలను విధుల్లో నుంచి తొలగించిన అధికారులు, కాజేసిన డబ్బుల రికవరీకి ఆదేశించారు. డీపీఎం సురేష్, బ్యాంకు లింకేజీ డీపీఎం నాగరాజు శివ్వంపేట ఐకేపీ కార్యాలయం వద్ద మరోసారి విచారణ చేపట్టారు. శ్రీనిధికి సంబంధించి రూ.7.50లక్షలు, సీఎఫ్ ద్వారా 2.35లక్షలు రుణాలు చెల్లించాల్సి ఉందని అధికారులు లెక్కలు తేల్చారు. డబ్బులు కాజేసిన సీఏలు జానకి, బాల్‌రాజ్‌లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

గ్రామాల్లో పన్ను వసూలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లో వందశాతం పన్ను వసూలు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కౌడిపల్లిలో పంచాయతీ క్యాదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వందశాతం పన్ను వసూలు చేయాలని, రహదారి వెంట నాటిన మొక్కలకు నీళ్లు పెట్టి సంరక్షించాలని సూచించారు. అర్హులైన కూలీలందరికీ పని కల్పించాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం ఫీల్డ్‌అసిస్టెంట్లకు సిమ్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న నవీన్ కుమార్

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు బైండ్ల నవీన్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు బుధవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, చదువును నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాయాలని, ఏకాగ్రత కోసం యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అటవీ సిబ్బంది

శివ్వంపేట(నర్సాపూర్): పర్యావరణ రక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ అన్నారు. మండలంలోని మగ్దుంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలసి బుధవారం వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అటవీ సంపదపై అవగాహన కల్పించారు. వన్య ప్రాణుల పరిరక్షణ, వర్షాలు, స్వచ్ఛమైన గాలి కోసం చెట్ల పెంపకం అవసరాన్ని వివరించారు. అటవీ భూముల రక్షణకు కందకాలు, వాచ్‌టవర్ పై అవగాహన కల్పించారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్‌రూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు మోహన్‌బాబు, సింగాయపల్లి సర్పంచ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ విజయరామరాజు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని మల్కాపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను జెడ్పీటీసీ సభ్యుడు విజయ రామరాజు బుధవారం ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.10 లక్షలు, ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.11 లక్షలతో మంజూరైన పనులకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్ నాయక్ పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు చేయూత

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని నిరుపేద వధువు భవాని వివాహానికి ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం రూ. 30వేల ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, నాయకులు పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, చింత శ్రీనివాస్ పాల్గొన్నారు.